RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 347 | మంగళవారం 31 మార్చి 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



### తెలంగాణ శాసనమండలి నుంచి

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీల సస్పెన్షన్

హైదరాబాద్,

తెలంగాణ శాసనమండలి నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు సస్పెండ్ అయ్యారు. మండలి ప్రతిపక్ష నేత మధుసూ దనాచారి, తాతా మధు సహా బీఆర్ఎస్ సభ్యులను చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయినప్పటికీ బీఆర్ఎస్ సభ్యులు సభలోనే ఉండి నిరసనకు దిగారు. సీట్లపైకి ఎక్కి మరీ నిరసన తెలపడంతో వారిని మార్షల్స్ అడ్డుకున్నారు. పొంగులేటి శ్రీని వాస్ రెడ్డిని వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నినాదాలు చేశారు. బీఆర్ఎస్ సభ్యులను బయటకు పంపాలని మార్షల్స్‌కు చైర్మన్ ఆదేశాలు జారీ చేశారు.

దీంతో మార్షల్స్, బీఆర్ఎస్ సభ్యుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. 'గెటవుట్' అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీలాంటి వారు సభకు రావడం సరికాదు. పెద్దల సభ గౌరవం కాపాడాలి' అని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.



## డొనాల్డ్ ట్రంప్ మాస్టర్ ప్లాన్.. ఇరాన్‌లోని యురేనియమే టార్గెట్..

ఇరాన్ - ఇజ్రాయెల్ దేశాల మధ్య యు ద్ధం 31వ రోజుకు చేరుకుంది. ప్రజల వ్యతిరేకత, రాజకీయ ఒత్తిళ్లు, ఆర్థిక నష్టాల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యుద్ధం నుంచి వెనక్కు తగ్గారు. ఇరాన్‌తో చర్చలు జరిపేందుకు సిద్ధం అయ్యారు. అయితే, అమెరికాతో చర్చలు జరిపేందుకు ఇరాన్ సు ముఖత వ్యక్తం చేయటం లేదు. ఈ మేరకు ఇరాన్ నాయకులు పబ్లిక్‌గానే స్టేట్‌మెంట్‌లు ఇచ్చారు.

వార్త 2లో

### రెండు విడతల్లో ఏపీ, తెలంగాణలో

# జనగణన..

**వివరాలు వెల్లడించిన సెన్సస్ రిజిస్ట్రార్ జనరల్**





ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రెండు విడతల్లో జనగణన జరుగుతుందని సెన్సస్ రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ తెలిపారు. ఏపీలో మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇళ్ల సర్వే జరుగుతుందని వెల్లడించారు. ఏప్రిల్ 16వ తేదీ నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు అవకాశం ఇస్తామన్నారు. ఇక, తెలంగాణలో మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు ఇళ్ల సర్వే జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 26వ తేదీ నుంచి మే 10 తేదీ వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు అవకాశం ఉంటుందని అన్నారు. జనాభా లెక్కల వివరాలన్నీ గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

వార్త 2లో

### కేసీఆర్ వల్లే నాకు

# గుర్తింపు వచ్చింది

- ఎంపీ లక్ష్మణ్ రాజీనామా చేయాలి..!
- రెండు రోజుల పాటు కేరళలో ఎన్నికల ప్రచారం
- రాష్ట్ర ప్రజలందరికీ త్వరలో క్యాన్సర్ పరీక్షలు
- పేదలందరికీ ప్రభుత్వ పథకాలు
- తనకు, కేసీఆర్‌కు పోలిక లేదు
- అన్ని పథకాలు కలిపితేనే ప్రజాపాలన
- సీఎం రేవంత్ రెడ్డి



2 లో..

తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. మీడియాతో చిట్ చాట్ నిర్వ హించిన ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై మాట్లాడారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటు న్నారని అందరూ అంటున్నా రని.. ఆయణ్ని గృహ నిర్బం ధం చేశారని తనకు అనుమా నంగా ఉందని ఎద్దేవా చేశారు.



2

## ఓబీసీల పొట్ట కొట్టే ప్రయత్నం... కాంగ్రెస్‌పై బీజేపీ ఎంపీ ఫైర్

రాజ్యసభలో ఓబీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావనకు తీసుకు వస్తే కాంగ్రెస్ సహా విపక్షాలు అడ్డుకున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు.



2 లో..

## అధునాతన ఎక్స్‌కావేటర్ ను ప్రారంభించిన పొన్నం

### ప్రతిపక్షాన్ని బెదిరించే ప్రయత్నం

# చేస్తున్నారు: కెటిఆర్

హైదరాబాద్:

రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అంశంలో సభా సంఘం వేయాలని కోరితే సిఐడిని అడ్డం పెట్టుకొని మంత్రి పొంగులేనటి రక్షించే ప్రయత్నం చేస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. ప్రతిపక్షన్ని ప్రభుత్వం బెదిరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. పార్టీ నేతలతో కలిసి లోక్‌భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను కెటిఆర్ కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిపై ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పెద్దలే గద్దలుగా మారి అవినీతికి పాల్పడుతున్నారని కెటిఆర్ విమర్శించారు. ఈ అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని.. స్వతంత్ర విచారణకు ఆదేశించాలని కోరినట్లు చెప్పారు. మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలని గవర్నర్‌ను కోరామని అన్నారు



# రెండు విడతల్లో ఏపీ, తెలంగాణలో జనగణన..

## వివరాలు వెల్లడించిన సెన్సస్ రిజిస్ట్రార్ జనరల్

ఇంటర్‌నెట్ డెస్క్ అన్వేషనేత్రం ప్రతినిధి

: ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రెండు విడతల్లో జనగణన జరుగుతుందని సెన్సస్ రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ తెలిపారు. ఏపీలో మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇళ్ల సర్వే జరుగుతుందని వెల్లడించారు. ఏప్రిల్ 16వ తేదీ నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు అవకాశం ఇస్తామన్నారు. ఇక, తెలంగాణలో మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు ఇళ్ల సర్వే జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 26వ తేదీ నుంచి మే 10 తేదీ వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు అవకాశం ఉంటుందని అన్నారు. జనాభా లెక్కల వివరాలన్నీ గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. సోమవారం సెన్సస్ రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ మీడియాతో మాట్లాడుతూ.. 'సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో ప్రజలు సొంతంగా జనాభా లెక్కల వెబ్‌సైట్‌లో ఇళ్ల సర్వే వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. ఇళ్ల సర్వేలో ఇంటి పరిస్థితి, ఇంటి వసతులు, వస్తువులు, ఇల్లు ఎస్సీ, ఎస్టీలకు చెందినదా వంటి 34 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. తొలివిడతలో గృహాల లెక్కింపు ఉంటుంది. ప్రతీ ఇంటి పరిస్థితి, సౌకర్యాలు, ఆస్తులు తదితర వివరాలు సేకరిస్తాం. ఏప్రిల్, సెప్టెంబర్ మధ్య 30 రోజులపాటు హౌస్ లిస్టింగ్ జరుగుతుంది. హౌస్ లిస్టింగ్‌కు నెలరోజుల ముందు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు 15 రోజులపాటు అవకాశం ఉంటుంది'.. 'సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక పరిస్థితుల వివరాలతో పాటు వలసలు, సంతానోత్పత్తి స్థితిగతులకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తాం. రెండో దశలో కులగణన వివరాలు సేకరిస్తాం. వెబ్ పోర్టల్ ద్వారా స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. 11,718 కోట్ల రూపాయలతో జనాభా లెక్కల సేకరణ జరుగుతోంది. 16 భాషల్లో మొబైల్ యాప్ ద్వారానే జనాభా లెక్కల సేకరణ ఉంటుంది. ఎన్యుమరేటర్స్ సొంత మొబైల్స్ ద్వారానే జనాభా లెక్కలను సేకరిస్తారు' అని తెలిపారు.



# డొనాల్డ్ ట్రంప్ మాస్టర్ ప్లాన్.. ఇరాన్‌లోని యురేనియమే టార్గెట్..

ఇంటర్‌నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఇరాన్ – ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం 31వ రోజుకు చేరుకుంది. ప్రజల వ్యతిరేకత, రాజకీయ ఒత్తిళ్లు, ఆర్థిక నష్టాల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యుద్ధం నుంచి వెనక్కు తగ్గారు. ఇరాన్‌తో చర్చలు జరిపేందుకు సిద్ధం అయ్యారు. అయితే, అమెరికాతో చర్చలు జరిపేందుకు ఇరాన్ సుముఖత వ్యక్తం చేయటం లేదు. ఈ మేరకు ఇరాన్ నాయకులు పబ్లిక్‌గానే స్టేట్‌మెంట్‌లు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్ ఇకపై న్యూక్లియర్ ఆయుధాలు తయారు చేయకుండా ఉండేలా మాస్టర్ ప్లాన్‌లు వేస్తున్నారు.

### మాజీ సైనికాధికారుల హెచ్చరిక

ఇరాన్ దగ్గర ఉన్న యురేనియాన్ని స్వాధీనం చేసుకోవాలన్న ట్రంప్ ఆలోచన ప్రమాదకరమైనదని అమెరికాకు చెందిన మాజీ సైనికాధికారులు అంటున్నారు. ఒకవేళ అమెరికా యురేనియాన్ని స్వాధీనం చేసుకోవడానికి వెళితే ఇరాన్ నుంచి మరింత ఉధృతంగా దాడులు జరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ట్రంప్ చర్యల వల్ల యుద్ధం మరిన్ని రోజులు కొనసాగుతుందే తప్ప ఆగదని స్పష్టం చేస్తున్నారు. ట్రంప్ ప్లాన్ చాలా రిస్క్‌తో కూడుకున్నదని, దానికి రోజులు, వారాల సమయం తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు.

# ఓబీసీల పొట్ట కొట్టే ప్రయత్నం... కాంగ్రెస్‌పై బీజేపీ ఎంపీ ఫైర్

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

రాజ్యసభలో ఓబీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావనకు తీసుకువస్తే కాంగ్రెస్ సహా విపక్షాలు అడ్డుకున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్, అన్ని విపక్షాలు ఏకమై తన గొంతు నొక్కే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఓబీసీల్లో ముస్లింలను మూకుమ్మడిగా చేరుస్తున్నారని.. ఓబీసీలు వెనకపడటానికి కారణమవుతున్నారని ఆరోపించారు. ఓబీసీల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ అన్నారు. ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గేతో సహా అందరూ అడ్డుకున్నారని తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సమాజాన్ని కులంగా గుర్తించి ఓబీసీ జాబితాలో చేర్చిందని... 4 శాతం రిజర్వేషన్ ఇచ్చినట్లు ఎంపీ చెప్పారు. బెంగాల్, తమిళనాడు, కేరళ, తెలంగాణలోనూ ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. పోటీపడి ఒక వర్గం ఓట్ల కోసం కక్కుర్తి పడుతున్నారని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల స్థానాల్లో ముస్లింలే పోటీ చేశారన్నారు. హేట్ స్పీచ్ బిల్లుపై చిత్తశుద్ధి ఉంటే, మొదట తెలంగాణ ప్రభుత్వం.. అక్బరుద్దీన్ ఓవైసీపై చర్యలు తీసుకోవాలని ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# కేసీఆర్ వల్లే నాకు గుర్తింపు వచ్చింది

### ఎంపీ లక్ష్మణ్ రాజీనామా చేయాలి..!
### రెండు రోజుల పాటు
### కేరళలో ఎన్నికల ప్రచారం
### రాష్ట్ర ప్రజలందరికీ త్వరలో క్యాన్సర్ పరీక్షలు
### పేదలందరికీ ప్రభుత్వ పథకాలు
### తనకు, కేసీఆర్‌కు పోలిక లేదు
### అన్ని పథకాలు కలిపితేనే ప్రజాపాలన
### సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై మాట్లాడారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని.. ఆయణ్ని గృహ నిర్బంధం చేశారని తనకు అనుమానంగా ఉందని ఎద్దేవా చేశారు.

### ఎంపీ లక్ష్మణ్ రాజీనామా చేయాలి..!

దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని.. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని ఆయన అంటున్నారని మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ దీనిపై వితండవాదం చేస్తున్నారని ఆగ్రహించారు. 50 శాతం సీట్లు పెంచుతున్నామని చెప్పినా ఉత్తర భారతదేశానికి నేరుగా లాభం జరుగుతుందని ఆరోపించారు రేవంత్ రెడ్డి. రాజకీయంగా అవసరం ఉన్నప్పుడే సౌత్ ఇండియాను పట్టించుకోవడం లేదని.. ఇక నియోజకవర్గాల పునర్విభజన జరిగితే సౌత్ ఇండియా అవసరం లేకుండా పోతుందని విమర్శించారు.

### రాజకీయ పార్టీల సమస్య కాదు..




ఇది పార్టీల సమస్య కాదని.. సౌత్ ఇండియా, ప్రజా సమస్యని చెప్పుకొచ్చారు. దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలని.. సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవుపలికారు. తిరుగులేని పాలన వస్తే నియంతృత్వం వస్తుందని.. అది జరగటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దేశంలో బ్రూటల్ మెజార్టీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని.. బీజేపీ నాయకులు దీనిపై అవగాహన తెచ్చుకోవాలని హితవుపలికారు. బాగా పని చేస్తున్న సౌత్ ఇండియాను శిక్షించాలని చూస్తున్నారని మండిపడ్డారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు తాను కేరళలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.

### త్వరలో క్యాన్సర్ పరీక్షలు..

రాష్ట్ర ప్రజలందరికీ త్వరలో క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామని భరోసా కల్పించారు రేవంత్ రెడ్డి. పంట మార్పిడి విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం పెట్టారన్నారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని.. తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.

### పోలికే లేదు..!

తనకు, కేసీఆర్‌కు పోలిక లేదని.. ఎన్నికల వేళ తాము ఏం చెప్పామో అదే చేస్తున్నట్లు తేల్చి చెప్పారు. కేసీఆర్ చెప్పిన దానికి చేసిన దానికి సంబంధం లేదని.. ఆయన ఉండటం వల్లే తనకు పేరొచ్చిందని ఎద్దేవా చేశారు రేవంత్. అన్ని పథకాలు కలిపితేనే ప్రజాపాలన అని, రైతులకు అవగాహన కల్పించడంలో మీడియా కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియా సామాజిక బాధ్యత తీసుకోవాలని సూచించారు. రూ.500ల గ్యాస్ విధానంలో ఎలాంటి మార్పులు లేవని గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్రం సెస్ పేరుతో వసూలు చేస్తున్న డబ్బులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని.. 34 శాతం మాత్రమే తిరిగి ఇస్తున్నారని మండిపడ్డారు. కేంద్రానికి నచ్చిన రాష్ట్రాలకు మాత్రమే సెస్ ఇస్తున్నారని ఆరోపించారు రేవంత్ రెడ్డి.

# అధునాతన ఎక్స్ కావేటర్ ను ప్రారంభించిన పొన్నం

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఎక్స్ కావేటర్ అనేది చెరువు అడుగుభాగంలో పూడికతీత, డ్రెడ్జింగ్ పనులు, కట్టలను బలోపేతం చేయడం, నీటి కలుపు మొక్కల తొలగింపు , శిథిలాలు, బురద తొలగింపు , పాత చెరువుల పునరుద్ధరణ చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పివి మార్గ్ లో సంజీవయ్య పార్క్ సమీపంలో హెచ్ఎండిఎ ఆధ్వర్యంలో నూతనంగా చెరువుల పూడికతీత , కలుపు మొక్కల తొలగింపు కోసం తీసుకొచ్చిన అధునాతన ఎక్స్ కావేటర్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. కూకట్‌పల్లి నాలా, సరస్సులోని ఇతర ప్రదేశాలలో నీటి కలుపు మొక్కల తొలగింపు, డ్రెడ్జింగ్, పూడికతీతకు దీనిని ఉపయోగిస్తారని వివరించారు. గణేశ విగ్రహ నిమజ్జనం, దుర్గా విగ్రహ నిమజ్జనం, బతుకమ్మ, ఛత్ పూజ, ఇతర కార్యక్రమాల వంటి పండుగల సమయంలో సమర్థవంతమైన దీనిని వినియోగించవచ్చని తెలియజేశారు. ప్రతి షిఫ్ట్‌కు ఒక నైపుణ్యం గల ఆపరేటర్, ఒక పాక్షిక నైపుణ్యం గల ఆపరేటర్ ప్రాతిపదికన సర్వీస్ ఇంజనీర్‌ను ఉంటారని పొన్నం పేర్కొన్నారు.

# కమర్షియల్ సిలిండర్లను బ్లాక్‌లో విక్రయిస్తున్న ముఠా అరెస్టు

హైదరాబాద్:

దేశవ్యాప్తంగా ఏర్పడిన గ్యాస్ కొరతను అధిమించేందుకు ప్రభుత్వాలు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న నిల్వలను సంరక్షించుకోవాలని కోరుతున్నాయి. అయితే కొందరు మాత్రం అక్రమ మార్గంలో డబ్బు సంపాదించేందుకు తప్పు పనులకు పూనుకుం



టున్నారు. అలా బహిరంగ మార్కెట్‌లో గ్యాస్ సిలిండర్ల బ్లాక్ దందా చేస్తున్న ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ముఠాగా ఏర్పడి కమర్షియల్ సిలిండర్లను అక్రమంగా మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. హోటళ్లు, రెస్టారెంట్లకు అధిక ధరలకు గ్యాస్ విక్రయిస్తున్నట్లు కనిపెట్టారు. 300 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. డీలర్ అమీర్ ఒక్కో సిలిండర్‌ను రూ.6 వేలకు విక్రయిస్తున్నట్లు తేలింది. డీలర్‌తో పాటు 10 మందిని అరెస్టు చేశారు.

# దక్షిణ సూడాన్‌లో నరమేధం... 70 మంది మృతి

దక్షిణ సూడాన్‌లో మారణహోమం చోటుచేసుకుంది. రాజధాని జుబాకు సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న జెబెల్ ఇరాక్ బంగారు గని వద్ద గుర్తుతెలియని సాయుధ దుండగులు జరిపిన దాడిలో 70 మందికి పైగా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య 85 వరకు ఉండొచ్చని కొన్ని అనధికారిక వర్గాలు చెబుతున్నాయి. ప్రాథమిక నివేదికల ప్రకారం, బంగారు గని వద్ద తలెత్తిన ఒక వివాదమే ఈ దాడికి కారణమైంది. సాయుధ దుండగులు ఒక్కసారిగా పౌరులపై విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో అనేక మంది తీవ్రంగా గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఈ ప్రాంతంలోని గనిపై దాడి జరగడం ఇది రెండోసారి. దక్షిణ సూడాన్‌లో 2018 శాంతి ఒప్పందం ఉల్లంఘనలు పెరిగిపోతున్న నేపథ్యంలో ఇలాంటి హింసాత్మక ఘటనలు సాధారణమయ్యాయని



విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ గనుల తవ్వకాలు, స్థానిక యువత మధ్య విభేదాలు, వివిధ సాయుధ గ్రూపుల ఆధిపత్య పోరు వంటివి తరచూ ఘర్షణలకు దారితీస్తున్నాయి. ఈ ఘటనపై దక్షిణ సూడాన్ ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. అయితే, దేశ మైనింగ్ మంత్రిత్వ శాఖ ఈ దాడిపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు సమాచారం. ఈ దాడి దేశంలోని బలహీనమైన శాంతి ప్రక్రియకు మరింత విఘాతం కలిగిస్తుందని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

# డ్రోన్ల కొనుగోళ్లకు అమెజాన్ తరహా స్టోర్.. అమెరికా సైన్యం సరికొత్త ప్రయోగం!

ఆధునిక యుద్ధ క్షేత్రంలో డ్రోన్ల ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో, వాటిని తమ సైనికులకు వేగంగా, సులభంగా అందించేందుకు అమెరికా సైన్యం (పెంటగాన్) వినూత్న నిర్ణయం తీసుకుంది. ప్రముఖ టెక్ దిగ్గజం అమెజాన్ సహకారంతో ప్రత్యేకంగా ఒక ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌ను ప్రారంభించింది. దీని ద్వారా సైనిక యూనిట్లు, ప్రభుత్వ భాగస్వాములు, మిత్రదేశాలు నేరుగా ఆన్‌లైన్‌లోనే డ్రోన్లను కొనుగోలు చేయవచ్చు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) క్లౌడ్ టెక్నాలజీ ఆధారంగా 'అన్‌మ్యాన్డ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్ (యూఏఎస్) మార్కెట్‌ప్లేస్' పేరుతో ఈ ఆన్‌లైన్ స్టోర్‌ను రూపొందించారు. ఇందులో సైన్యానికి అవసరమైన, ముందే పరీక్షించి, ఆమోదించిన డ్రోన్ వ్యవస్థలను అందుబాటులో ఉంచుతారు. వినియోగదారులు వివిధ డ్రోన్లను పోల్చి చూసుకోవడం, ఆర్డర్లు ఇవ్వడం, ఫీడ్‌బ్యాక్ అందించడం వంటివి చేయవచ్చు. దశాబ్దాలుగా కొనసాగుతున్న నెమ్మదైన, ఖరీదైన ఆయుధ కొనుగోలు ప్రక్రియకు చెక్ పెట్టడమే ఈ కొత్త విధానం ముఖ్య ఉద్దేశం. కొద్దిమంది పెద్ద కాంట్రాక్టర్ల ఆధిపత్యం, బ్యూరోక్రసీ వంటి అడ్డంకులను తొలగించి, పారదర్శకతను పెంచాలని సైన్యం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్కెట్‌ప్లేస్ కొత్త ఆవిష్కర్తలను ఆకర్షించి, రక్షణ రంగంలో పోటీని ప్రోత్సహిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా యూఎస్ ఆర్మీ అక్విజిషన్ చీఫ్ బ్రెంట్ ఇంగ్రాహామ్ మాట్లాడుతూ, "రక్షణ రంగంలోకి కొత్త ఆవిష్కర్తలను ఆహ్వానించడం ద్వారా మా పారిశ్రామిక బలాన్ని పెంచుతున్నాం. ఇది మా బలగాలను సన్నద్ధం చేయడానికి, శత్రువులను నిలువరించడానికి ఎంతో అవసరం" అని తెలిపారు. ఈ వ్యూహం ద్వారా సైనికులకు అవసరమైన అత్యాధునిక టెక్నాలజీని వేగంగా, పెద్దమొత్తంలో అందించగలమని యూఎస్ ఆర్మీ యూఏఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ కల్నల్ డానియల్ మెడగ్లియా వివరించారు. ఈ కొత్త విధానం అమెరికా సైనిక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




మంత్రి శ్రీధర్ బాబు గారు ప్రవేశపెట్టిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లును స్వాగతీస్తున్నాం. న్యాయవాదులు న్యాయం సాధించడంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, ఇటీవలి కాలంలో వారిపై దాడులు, బెదిరింపులు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని "అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్" తీసుకురావడం మంచిపరిణామం. న్యాయవాదుల భద్రతను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టం సముచితమైంది.

శ్రీ జి. మధుసూదన్ రెడ్డి గారు ,
ఎమ్మెల్యే, దేవరకద్ర .







నూతన రాజ డెవలప్ డిపార్ట్మెంట్ జిల్లా లెవెల్ విజిలెన్స్ ూఅస మానిటిరింగ్ స్టాండింగ్ కమిటీ సభ్యులు గా ధనావత్ భాస్కర్ నాయక్ నియామకం.

హైదరాబాద్ లో జానారెడ్డి గారి నివాసంలో నూతన రాజ డెవలప్ డిపార్ట్మెంట్ జిల్లా లెవెల్ విజిలెన్స్ ఖఅస మానిటిరింగ్ స్టాండింగ్ కమిటీ సభ్యులు గా త్రిపురారం మండలానికి వస్రం తండా కు చెందిన ధనావత్ భాస్కర్ నాయక్ నియామకం పత్రం స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్ చేతుల మీదగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో ూ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు సపావత్ పాండు నాయక్, నియోజకవర్గ నాయకులు ముని నాయక్, సీతారాం నాయక్, నాగేందర్ నాయక్,వెంకట్ రాం నాయక్, అనిల్ నాయక్,నాగు నాయక్,మధు నాయక్, రవి నాయక్,మోతి లాల్ తదితరులు ఉన్నారు.

# మంచి రోడ్లు ఆర్థిక ప్రగతికి పునాది..

రోడ్ల అభివృద్ధితో పెట్టుబడులు,ఉపాధి అవకాశాలు పెరుగుతాయి..
గ్రామీణ రోడ్లతో రైతులు, విద్యార్థులు,రోగులకు మెరుగైన సౌకర్యాలు..
రోడ్డు ప్రమాదాలపై ఆందోళన--సురక్షిత రోడ్లకు ప్రభుత్వం ప్రాధాన్యత..
'అరైవ్ అలైవ్' కార్యక్రమంతో ప్రమాదాల నివారణపై దృష్టి..
నూవీ విధానంలో వేల కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం..
, ఎక్స్ప్రెస్వే ప్రాజెక్టులు గేమ్ ఛేంజర్గా మారనున్నవి..

అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు..




# మా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోంది..



?7,590 కోట్ల వ్యయంతో 1,835 కి.మీ రోడ్ల విస్తరణ,ఘాట్ రోడ్లు,ఐకానిక్ నిర్మాణాలు మరియు 76 భారీ వంతెనల నిర్మాణాన్ని చేపట్టాం..ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ?13,051 కోట్ల విలువైన పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి..

గత ప్రభుత్వం ?5,342 కోట్ల విలువైన 4,825 కి.మీ రోడ్ల పనులను అసంపూర్తిగా వదిలి,?630 కోట్ల బకాయిలను కూడా మాపై భారం వేసినా,ప్రజల ప్రయోజనార్థం వాటన్నింటినీ పూర్తి చేసే బాధ్యతను మా ప్రభుత్వం తీసుకుంది..

ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడమే మా లక్ష్యం..

గత ప్రభుత్వం అధిక వడ్డీతో తీసుకున్న ?4,200 కోట్ల రుణంలో భాగంగా ఇప్పటికే ?1,963.25 కోట్లు చెల్లించి,మిగిలిన ?2,200 కోట్లను తక్కువ వడ్డీకి (8.60%) హడ్కోకు బదిలీ చేసి రాష్ట్ర ఖజానాపై భారాన్ని తగ్గించాం..

అదనంగా, సురక్షితమైన మరియు నాణ్యమైన ప్రయాణం కోసం 12,000 కి.మీ =ఒదీ రహదారులను నూవీ విధానంలో అభివృద్ధి చేస్తున్నాము. తొలి దశలో ?13,006.27 కోట్లతో 6,092 కి.మీ మేర 441 రహదారులను 34 ప్యాకేజీలుగా టెండర్లు పిలిచాం.ప్రస్తుతం సాంకేతిక బిడ్ల పరిశీలన కొనసాగుతోంది..

# ఎస్సీ హోదా రద్దు చేయడం కాదు, కుల వ్యవస్థను రద్దు చేయండి.

**అన్వేషనేత్రం ప్రతినిధి**

ఎస్సీల మత స్వేచ్ఛను హరించే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధం మరియు వివక్షతకు ప్రతిరూపం.

కుల వివక్షతను రూపుమాపడం చేతకానప్పుడు కుల వ్యవస్థను రద్దు చేయండి. ఓసి,బిసి క్రైస్తవులకు లేని నిబంధనలు ఎస్సీలకు మాత్రమే ఎందుకు ?క్రైస్తవాన్ని ప్రచారం చేసే మత ప్రచారకులంతా అగ్రకులాలే.

సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15 మరియు 25 కు పూర్తి విరుద్ధం. హిందూ దేవాలయాలలోకి రావద్దు,ఇంకో మతంలోకి వెళ్ళద్దు అని దళితులకు ఆంక్షలు పెట్టడం దుర్మార్గం. ఏమి తినాలో, ఎలా ఉండాలో ,ఎక్కడికి వెళ్ళాలో, ఏ విశ్వాసాలు పాటించాలో మీరే నిర్ణయిస్తారా ?

దళితులు గొర్రెలు అనుకుంటున్నారా ? ఇకపై చెల్లవు. గాంధీ మరియు గాంధీ అనుచరుల కుట్రల వల్ల దళిత క్రైస్తవులు హక్కులు కోల్పోయారు.గాంధీ కుట్రల వల్ల దళితులు కమ్యూనల్ అవార్డును మరియు మత స్వేచ్ఛ హక్కులను కోల్పోయారు.

రాజ్యాంగ సమయంలో క్రైస్తవులకు ప్రాతినిధ్యం వహించింది అగ్రకులాలే.అందువల్లనే దళిత క్రైస్తవుల హక్కులపై వాళ్ళు మాట్లాడ లేదు. క్రైస్తవంలోకి వెళితే బ్రాహ్మణుల , రెడ్డిల , కమ్మల, వెలమ కులస్తుల సామాజిక హోదా మారనప్పుడు దళితుల ఎస్సీ హోదా ఎందుకు మారుతుంది.? క్రైస్తవంలోకి మారిన అగ్రకులాలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పొందుతున్నప్పుడు క్రైస్తవంలోకి మారిన దళితులు ఎస్సీ రిజర్వేషన్లు ఎందుకు పొందకూడదు?క్రైస్తవంలోకి వెళ్ళినంత మాత్రాన దళితుల సామాజిక స్థితిగతులు మారవని డా . అంబేద్కర్ 1937లోనే స్పష్టం చేశారు. దళిత క్రైస్తవులు ఆత్మగౌరవానికి ,సామాజిక హక్కులకు దూరం అయ్యారని అంబేద్కర్ ఆవేదన చెందాడు. కుల వ్యవస్థ అన్ని మతాలను ప్రభావితం చేస్తుంది.కుల వ్యవస్థ వల్ల దళితులు పశువుల కన్నా హీనంగా చూడబడ్డారు.

కుల వ్యవస్థ వల్లనే హిందూ మతం ప్రపంచ వ్యాప్తంగా విస్తరించలేకపోయింది. క్రైస్తవం ,



ఇస్లాం ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపుతుంటే హిందూ మతం ఎందుకు ప్రభావం చుపెట్టలేకపోతుందో ఆలోచించి లోపాలు సరి చేసుకోవాలి. అఖండ భారత్ నుండి ప్రస్తుత భారత్ మిగిలింది, కుల వ్యవస్థ ఇలాగే కొనసాగితే ప్రస్తుత భారత్ కూడా మిగలదేమో అని ఆందోళనగా ఉంది.అందుకే కుల వ్యవస్థను రద్దు చేయాలి.హిందూ దేవాలయాలు అందరివి అయినప్పుడు బ్రాహ్మణులు మాత్రమే పూజారులుగా ఎందుకు ఉండాలి.?అయోధ్య మొదలుకొని అన్ని దేవాలయాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను పూజారులుగా నియమించాలి .రాముడికి , శ్రీ కృష్ణుడికి తోడుగా యుద్ధంలో నిలిచింది దళితులు, గిరిజనులు మరియు బీసీలే 1956 లో సిక్కు దళిత క్రైస్తవులకు , 1990 లో బౌద్ధ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా దళిత క్రైస్తవులు అంబేద్కర్ , నెల్సన్ మండేలా, మార్టిన్ లూతర్ కింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని దళిత క్రైస్తవులు పోరాటం చేస్తే వీ=ూ వారికి అండగా ఉంటుంది .



ఖమ్మం జిల్లా. హైదరాబాదులో జరగబోయే నిరాహార దీక్షకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్.వి.ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత. జిల్లా సీనియర్ నాయకులు పొట్ట పెంజర వెంకటరత్నం మాదిగ కుక్కల రాములు మాదిగ మేకల వెంకటేశ్వర్లు మాదిగ తగరం ఆదాము మాదిగ లంక నరసింహారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ఈ చట్టం వలన అన్ని వర్గాల అన్ని మతాల ప్రజలకు నాయ్యం

## తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాలి..





**అన్వేషనేత్రం,ప్రతినిధి మార్చి 30:**

మనకు జీవితాన్ని ఇచ్చిన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదు. కని పెంచిన వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలి. వారి సంక్షేమం కోసం "తల్లిదండ్రుల సంరక్షణ బిల్లు" తీసుకువచ్చిన ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డీ ఈ చట్టం వలన అన్ని వర్గాల అన్ని మతాల ప్రజలకు నాయ్యం జరిగిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను






RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# స్వతంత్ర పాలస్తీనాతోనే!



మరుభూమిగా మారిన గాజాలో ఇప్పుడిప్పుడే ప్రశాంతత నెలకొంటోంది. గాజాలో కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ ప్రతిపాదించిన 20 అంశాల శాంతి ప్రణాళిక తొలి దశ అమలులోకి రావడంతో స్థానికుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఇరుపక్షాలు బందీలను విడిచిపెట్టడంతో వారి కుటుంబాలతోపాటు ప్రజల్లోనూ కొంత ఉపశమనం కనిపిస్తోంది. పాలస్తీనా భూభాగంపై పశ్చిమ దేశాల మద్దతుతో ఏర్పడిందే ఇజ్రాయిల్. 365 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న గాజాపై అది పాల్పడిన బీభత్సం, విధ్వంసం ఈ శతాబ్దంలో మరెక్కడా చోటుచేసుకోలేదు. 67,682 మంది పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో చిన్నారులే 20,179 మంది. 28 వేల మంది మహిళలు, బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఇంతటి మారణహోమానికి, విధ్వంసానికి పాల్పడిన ఇజ్రాయిల్‌కు ప్రధాన మద్దతుదారు అయిన ట్రంప్ శాంతి ప్రతిపాదన ఆధారంగానే హమాస్, ఇజ్రాయిల్ కాల్పుల విరమణకు అంగీకరించాయి. పరస్పరం బందీలను విడిచిపెట్టాయి. గాజా నుంచి కొంతవరకూ దళాలు వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో ఇజ్రాయిల్ తన పాత బుద్ధి చూపించుకుంది. తాజాగా, మరో తొమ్మిదిమంది పాలస్తీనియన్లను పొట్టనపెట్టుకోవడం దాని ఉన్మాదానికి నిదర్శనం. పాలస్తీనా ప్రజల సమస్య పరిష్కారమైతేనే గాజా, వెస్ట్‌బ్యాంక్‌లో ప్రశాంతత నెలకొంటుంది. 1967 నాటికి 78 శాతం భూభాగాన్ని ఆధీనంలోకి ఇజ్రాయిల్ తెచ్చుకుంది. కొత్తగా స్వాధీనం చేసుకున్న 22 శాతం భూభాగాన్ని ఖాళీ చేయాలని ఐరాస అనేక తీర్మానాలు చేసిన బుట్టదాఖలు చేసిన చరిత్ర టెల్ అవీవ్‌ది. పాలస్తీనా ప్రజలతో చర్చల అనంతరం 1993, 1995లో చేసుకున్న ఓస్లో ఒప్పందాల అమలుకూ మోకాలడ్డింది.

గత రెండేళ్ల మారణహోమంతో ఇజ్రాయిల్ రక్తపిపాసిగా ప్రపంచ ప్రజల మనసుల్లో ముద్రపడిపోయింది. అమెరికా సహా ప్రపంచ దేశాల్లో నిరసనలు పెల్లుబికాయి. ఇంతకాలం వత్తాసు పలికిన పశ్చిమ దేశాలుసైతం స్వతంత్ర పాలస్తీనా పల్లవి అందుకునేంతగా ఒత్తిడి పెరిగిపోయింది. మొదట పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానన్న ట్రంప్ అందువల్లే శాంతి ప్రణాళిక పల్లవి అందుకున్నారు. ప్రణాళికలో పాలస్తీనా ప్రజల ఆకాంక్ష, ప్రపంచ ప్రజానీకం మద్దతు పొందిన స్వతంత్ర పాలస్తీనాకు ఎటువంటి ప్రాధాన్యత లేకపోవడం దారుణం. తాజా ప్రణాళికపై ప్రపంచ దేశాల నేతల సమక్షంలో ట్రంప్ ఆర్భాటంగా సంతకాలు చేసినా, ఇజ్రాయిల్ ప్రధాని సాకులు చెప్పి ఎగ్గొట్టారు. స్వతంత్ర పాలస్తీనాకు మోకాలడ్డుతున్న ఇజ్రాయిల్%ొ% తదుపరి ప్రణాళికలను ఎలా అమలు చేస్తుందో చూడాలి. హమాస్ ఇప్పటికీ ప్రజల్లోనే ఉంది. ఇజ్రాయిల్ వైఖరి చూస్తే దాని మారణహోమం ఆగినా, ముగియలేదనేది స్పష్టం. మధ్య ప్రాచ్యం అంతా ఇజ్రాయిల్ రేపిన మంటలే! తనపై దాడులపై ఖతార్ కన్నెర్ర చేయడంతో నెతన్యాహుతో ట్రంప్ క్షమాపణ చెప్పించాల్సి వచ్చింది. అమెరికాతో మిత్రదేశాలుగా ఉన్న ఇతర దేశాలు తమ భద్రతపై ఆందోళనతో ఉన్నాయి. 'ఆకాశం నిర్మలంగా ఉంది. తుపాకులు మూగబోయాయి. సైరన్లు ఆగిపోయాయి. ఎట్టకేలకు ప్రశాంతంగా ఉన్న పవిత్ర భూమిలో సూర్యుడు ఉదయించాడు'%ొ% అంటూ ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ట్రంప్ చేసిన ప్రసంగాన్ని అక్కడి ఎంపీలే అడ్డుకున్నారు. స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు చేయాల్సిందేనని ప్లకార్డులు చూపారు. ఇన్నేళ్ల రక్తపాతాన్ని స్పాన్సర్ చేసి ఇప్పుడు శాంతి వచనాలు చెబుతున్న ట్రంప్%ొ% ఇకనైనా పక్షపాతంతో కాకుండా స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు బాటలు వేస్తేనే%ొ% శాంతి నెలకొంటుంది. గతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాల్లా%ొ% తుంగలో తొక్కకుండా ఇజ్రాయిల్‌ను అడ్డుకోవాల్సిన బాధ్యత అమెరికాదే. మరోసారి దూకుడుకు, దురాక్రమణకు పాల్పడకుండా నివారించేలా ఒత్తిడి చేయాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజంపైనా ఉంది. పాలస్తీనా భూభాగాల ఆక్రమణకు స్వస్తి చెప్పి, ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాలను అమలు చేయాల్సిన బాధ్యత ఇజ్రాయిల్‌ది. 1967కి ముందునాటి సరిహద్దుల ప్రాతిపదికన జెరూసలేం రాజధానిగా స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పాటైతేనే న్యాయమైన, శాశ్వతమైన శాంతి నెలకొంటుంది.

# ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌లు నిషేధం

**దుబాయ్:**

యుఎఇ జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌ల వాడకాన్ని నిషేధించింది. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చింది. కొత్త నిబంధన ప్రకారం, ప్రయాణీకులు తమ క్యాబిన్ బ్యాగేజీలో 100 వాట్-అవర్స్ కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంక్‌ను తీసుకెళ్లవచ్చు. కానీ పవర్ బ్యాంక్‌ను విమానం అంతటా ఉపయోగించకూడదు. స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేయడానికి లేదా విమానం సీటులోని విద్యుత్ సరఫరాను ఉపయోగించి పవర్ బ్యాంక్‌లను రీఛార్జ్ చేయడానికి పవర్ బ్యాంక్‌లను ఉపయోగించలేరు. ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతను దృష్టిలో ఉంచుకోవడానికి ఈ చర్య తీసు కున్నట్లు ఎమిరేట్స్ అధికారులు తెలిపారు.

# దళిత ఎమ్మెల్యే పై పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు...

### పాడి కౌశిక్ రెడ్డి వెంటనే దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలి... కాంగ్రెస్ పార్టీఎస్సీసెల్ టీపీసీసీ కన్వీనర్ పాలడుగు పరుశురాం...

సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని వెంటనే దళిత సమాజానికి క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ టిపిసిసి కన్వీనర్ పాలడుగు పరుశురాం మాదిగ అన్నారు. సోమవారం నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు దళిత సమాజాన్ని, దళిత నాయకులను కించపరిచే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. సీనియర్ నాయకులు పై ఎంత దుహంకారంతో కూడిన వ్యాఖ్యలు ప్రవర్తన ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. దళిత నాయకులను బెదిరించేలా గుండావిజయం చేస్తున్న టిఆర్ఎస్ నాయకులకు దళితులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇలాగే టిఆర్ఎస్ నాయకుల ప్రవర్తన ఉంటే గ్రామాల్లో తిరగనియ్యమని మండిపడ్డారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రణపంగా శ్రీనివాస్, ఆకార సైదులు, కోటయ్య, స్వామి, పేర్ల సైదులు, వార్డ్ నెంబర్ పేర్ల హుస్సేన్, నాగేల్లి చంద్రశేఖర్, సంద మల్ల సైదులు,పాతకోటి రమేష్ పాల్గొన్నారు.



# తొలి ట్రిలియనీర్ దిశగా కుబేర ఎలాన్‌మస్క్ రికార్డు ..!

**ఇంటర్నెట్ :**

ఎలాన్‌మస్క్ రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ ప్రకారం %ొ% ఎలాన్ మస్క్ చరిత్రలో తొలి వ్యక్తిగా 500 బిలియన్ డాలర్లకుపైగా సంపత్తి కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఇది ప్రధానంగా టెస్లా షేర్ల విలువ పెరగడం, ఆయన ఇతర కంపెనీలు.. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్.. విలువ పెరగడం వల్ల సాధ్యమైంది. బుధవారం మధ్యాహ్నం ఫోర్బ్స్ బిలియనేర్స్ జాబితాలో మస్క్ సంపత్తి 500.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. టెస్లా షేర్లు బుధవారం సుమారు 4 శాతం పెరిగి, మస్క్ సంపత్తిలో మరో 7 బిలియన్ డాలర్లు చేరువయ్యాయి. ఈ ఏడాదిలో టెస్లా షేర్లు 14 శాతం పైగా పెరిగాయి. సెప్టెంబర్ 15 నాటికి మస్క్ టెస్లాలో 12.4 శాతం వాటా కలిగి ఉన్నారు.

## టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక

వాహన అమ్మకాలు తగ్గడం, లాభాల ఒత్తిళ్లు వంటి సమస్యలతో టెస్లా షేర్లు "ప్రధాన ఏడు టెక్ కంపెనీలు" టెక్ స్టాక్‌లలో తక్కువ పెరుగుదల చూపాయి. ఇటీవల మస్క్ సుమారు 1 బిలియన్ డాలర్లు విలువైన టెస్లా షేర్లు కొని, కంపెనీ భవిష్యత్తుపై విశ్వాసం చూపించారు. గత నెలలో టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక ప్రతిపాదించింది, అలాగే ఆయనకు ఎక్కువ వాటా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, స్పేస్‌ఎక్స్ కంపెనీల విలువ కూడా ఈ ఏడాదిలో పెరిగాయి. జూలైలో ఎక్స్ ఎఐ విలువ సుమారు 75 బిలియన్ డాలర్లుగా ఉంది. సిఎన్‌బిసి ప్రకారం %ొ% ఎక్స్ ఎఐ 200 బిలియన్ విలువను సాధించడానికి ప్రయత్నిస్తోంది. కానీ మస్క్ ఆ సమయంలో ఇలాంటి ప్లాన్ లేదని చెప్పారు.రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. రానున్న రోజుల్లో రోబోట్యాక్సీ, ఎఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్‌మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరనున్నాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దాంతో ఆయన సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోవచ్చని అంచనా. అయితే ప్రస్తుతం ఆయన కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లోను ఇదే పరిస్థితి. భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

## రెండవ అతి సంపన్నుడిగా లారీ ఎల్లిసన్

స్పేస్‌ఎక్స్ సుమారు 400 బిలియన్ డాలర్ల విలువతో ఇన్సైడర్ షేర్లు విక్రయించి నిధులు సమీకరించడానికి ప్రయత్నిస్తోందని జూలైలో బ్లూమ్బెర్గ్ తెలిపింది. ఈ కంపెనీల విలువ పెరగడం వల్ల మస్క్ సంపత్తి ఇప్పటివరకు రానంత ఎక్కువ స్థాయికి చేరింది. ఒరాకిల్ స్థాపకుడు లారీ ఎల్లిసన్ రెండవ అతి సంపన్నుడిగా, సుమారు 350.7 బిలియన్ డాలర్లు సంపత్తి కలిగి ఉన్నారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# గూగుల్‌లో 100 మంది ఉద్యోగులపై వేటు

**గూగుల్ :**

టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసింది. క్లౌడ్ విభాగంలో డిజైన్ సంబంధిత రంగాల్లో పనిచేసే 100 మందిని ఈ వారం తొలగించినట్లు సీఎన్‌బీసీ వెల్లడించింది. వీరిలో క్వాంటిటేటివ్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ రీసెర్చ్ బృందం, ప్లాట్‌ఫామ్ అండ్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్ టీం లో సభ్యులు అధికంగా ఉన్నారు.వీరు వినియోగదారుల తీరును డేటా, సర్వేలు, రీసెర్చ్ ఆధారంగా విశ్లేషించే రోల్స్‌లో పనిచేస్తున్నారు. వీరు ఇచ్చే సమాచారం ఆధారంగా గూగుల్ ప్రొడక్ట్‌లను డిజైన్ చేస్తుంది. దీంతోపాటు కొన్నిరకాల క్లౌడ్ డిజైన్ టీమ్‌లను సగానికి కుదించినట్లు తెలుస్తోంది. తాజాగా ఉద్యోగాలు కోల్పోయినవారిలో అత్యధికంగా అమెరికన్లే ఉన్నారు. ఇక మిగిలినవారిని ప్రత్యామ్నాయ పోస్టుల్లో నియమించింది. కృత్రిమ మేధలో కీలకంగా మారేందుకు గూగుల్ చేపట్టిన పున: వ్యవస్థీకరణలో భాగంగానే ఈ లేఆఫ్‌లు విధించారు. గత నెల జెమినీ, ఏఐ ఓవర్ వ్యూ విభాగాల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కాంట్రాక్ సిబ్బందిని గూగుల్ తొలగించింది. ఈ చర్యలతో ఆ సంస్థలోని చాలామంది సిబ్బందిలో ఉద్యోగ భద్రత, తక్కువ వేతనాలు వంటివాటిపై ఆందోళన చెందుతున్నారని వైర్డ్ సంస్థ కథనంలో పేర్కొంది. అయితే ఉద్యోగులు పని వాతావరణంపై మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించినందుకే ఈ చర్యలు తీసుకొన్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఇక ఈ ఏడాది ప్రారంభంలో క్లౌడ్ విభాగంలో సిబ్బందిని గణనీయంగా తగ్గించింది. తమ వ్యాపారానికి కీలక విభాగాలకు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నాడు గూగుల్ పేర్కొంది. గ్లోబల్ బిజినెస్, ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ డివిజన్‌లో కూడా తన సిబ్బందిని తగ్గించుకుంది. ఇక 2025 ప్రారంభంలో మానవ వనరుల విభాగం, హార్డ్‌వేర్, సెర్చ్, యాడ్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, కామర్స్ విభాగాల ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీని ప్రకటించింది.

## మిడిల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

గూగుల్ మేనేజ్‌మెంట్‌లోని వరుస క్రమాన్ని బాగా తగ్గిస్తోంది. మూడోవంతు మధ్యస్థాయి మేనేజర్లను తొలగించింది. చిన్న టీంలను పర్యవేక్షించేవారు ఈ జాబితాలో ఉన్నారు. నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, కార్యకలాపాలను ఓ దారిలోకి తీసుకురావడానికి ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 2024 డిసెంబర్ నాటికి లేఆఫ్‌ల తర్వాత 1,83,323 మంది ఉద్యోగులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు.

# జూడో క్రీడాకారుడికి ప్రోత్సాహం-వేముల విపుల్

## రాష్ట్రస్థాయిలో బంగారు పథకం కైవసం..క్రీడాకారుని సన్మానించిన ప్రభుత్వ వీపు, ఎమ్మెల్యే వేముల వీరేశం

**అన్వేషనేత్రం,ప్రతినిధి మార్చి 30:**



నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన మహేశ్వర ప్రవీణ్ కుమార్ తల్లిదండ్రులు లేని ఓ అనాథ ప్రవీణ్ కుమార్ గత 5 సంవత్సరాలుగా జూడో క్రీడలో పాల్గొంటూ 3 సార్లు జాతీయస్థాయిలో పాల్గొని 2 రజక పథకాలు 1 కాస్యం పథకం సాధించారు.ఇటీవల జరిగిన అండర్ 14 రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో 45 కేజీల విభాగంలో బంగారు పథకం గెలుచుకొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనాడు.తెలంగాణ రాష్ట్రంలోనే రామచంద్రపురం గ్రామానికి,నల్గొండ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిన ప్రవీణ్ కు ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం... క్రీడలతో పాటు చదువులో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఘనంగా సన్మానించారు.ప్రవీణ్ కు సహాయ సహకారాలు అందించిన వేముల విపుల్ కు అభినందనలు








తెలిపారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని అనాథగా ఉంటున్న నాకు నా ప్రతిభను గుర్తించి మణిపూర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు వెళ్లాలంటే ఆర్థికంగా వెనుకబడి ఉన్న నాకు కొంతమంది ద్వారా సమాచారం తెలుసుకున్న వేముల.విపుల్ వెంటనే స్పందించి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించారు...వారు ఇచ్చిన ప్రోత్సాహంతోనే నేను గోల్డ్ మెడల్ సాధించాను.అన్నా అంటే నేనున్నానని ముందుకు వస్తూ నిరుపేదలకు,విద్యార్థులకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ...తండ్రికి తగ్గ తనయుడుగా ఎమ్మెల్యే వేముల వీరేశం కుమారుడు వేముల.విపుల్ నిరుపేద కుటుంబాలలో వెలుగు నింపుతున్న మహానుభావుడు విపుల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ మున్సిపాలిటీ చైర్మెన్ పన్నాల రాఘవరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం వంట ఇక పై ప్రతి ఇంటా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం వంట ఇక పై ప్రతి ఇంటా కార్యక్రమమం ప్రవేశ పెట్టి నేటికి సంవత్సరం
ఈ కార్యక్రమమం లో భాగంగా గత సంవత్సరం గౌరవ పెద్దలు తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్
శ్రీ గుత్తా సుఖేశీదర్ రెడ్డి గారు
ప్రభుత్వ విప్ నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు
శ్రీ వేముల వీరేశశీ గారు




తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్
శ్రీ గుత్తా అమిత్ రెడ్డి గారు
అధికారికంగా మా ఇంట్లో బోజనము చేసి ప్రారంభించి న కార్యక్రమమం.
ఇది కాదా ప్రజా ప్రభుత్వం లో ఒక సాధారణ కార్యకర్త కు దక్కిన అరుదైన గొప్ప అవకాశం. ??ఈ అవకాశం కల్పించి న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీ కి, మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి సార్ గారికి ,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశశీ గారి కి, డైరీ చైర్మన్ శ్రీ గుత్తా అమిత్ రెడ్డి సార్ గారికి, పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు.

పట్ల జనార్ధన్
సోషల్ మీడియా చిట్యాల మండల ఇంచార్జీ.
ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం




2026-27 ముఖ్యమంత్రి బ్రేక్ ఫాస్ట్ పథకం...

22 లక్షల మంది విద్యార్థులకు లాభం
మొత్తం వ్యయం: ?720 కోట్లు
ఇంటర్ విద్యార్థులకు: ?56 కోట్లు


















రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, వాకాటి శ్రీహరి గార్లను పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలు మరియు పలు ముఖ్య అంశాలపై మంత్రులతో చర్చించినట్లు సమాచారం..

అలాగే పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించాలని మంత్రులను కోరినట్లు తెలిసింది. మంత్రులు సానుకూలంగా స్పందించి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడైంది..

హైదరాబాద్, పాలకుర్తి అభివృద్ధి, ప్రజా సమస్యలపై మంత్రులతో ఝాన్సీ రాజేందర్ రెడ్డి భేటీ..

?రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, వాకాటి శ్రీహరిని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

?ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలు, పలు ముఖ్య అంశాలపై చర్చించారు. పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించాలని కోరగా మంత్రులు సానుకూలంగా స్పందించి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

"పాలకుర్తి నియోజకవర్గం..
శ్రీ మతి టీపీసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమడ్ల ఝాన్సీ రెడ్డి గారు...



# అసెంబ్లీలో యశస్విని రెడ్డి 'మార్క్' హైదరాబాద్:




?తెలంగాణ అసెంబ్లీ వేదికగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఒక్కసారిగా హాట్ టాపిక్‌గా మారారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లక్ష్యంగా ఆమె సంధించిన విమర్శలు, వేసిన పంచులతో సభలో వాతావరణం వేడెక్కింది. గత రెండు రోజులుగా సభలో జరుగుతున్న పరిణామాలపై ఆమె తనదైన శైలిలో స్పందిస్తూ ప్రతిపక్ష నేతలకు గట్టి కౌంటర్ ఇచ్చారు.పంచులే పంచులు.. కౌశిక్ రెడ్డికి స్ట్రాంగ్ కౌంటర్

అసెంబ్లీలో ప్రసంగించిన యశస్విని రెడ్డి, బీఆర్ఎస్ నేతల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రతి చిన్న విషయానికి అడ్డుతగులుతున్న విపక్ష నేతల తీరు చూసి "నిన్నటి నుంచి చూస్తున్నా.. అసలు ఏంది ఈ లొల్లి?" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు సభలో ప్రత్యర్థులను ఆత్మరక్షణలో పడేశాయి.

?రాజకీయ విమర్శల నేపథ్యంలో సీనియర్ నేత కడియం శ్రీహరి గురించి ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. "కడియం శ్రీహరి గారు మా అందరికీ తండ్రి లాంటి వారు. ఆయన అనుభవం, మార్గదర్శకత్వంలోనే మేము రాజకీయంగా ముందుకు సాగుతున్నాం" అని పేర్కొంటూ, తమ మధ్య విభేదాలు సృష్టించాలనుకునే వారికి చెక్ పెట్టారు.?బీఆర్ఎస్ పదేళ్ల పాలనను "దౌర్జన్య పాలన"గా అభివర్ణించిన యశస్విని రెడ్డి, ఆ కాలంలో జరిగిన ప్రతి పనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.?ప్రజల సొమ్మును ఎవరు లూటీ చేశారో బయటపడాలి. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై వాస్తవాలు ప్రజలకు తెలియాలి. అప్పటి దౌర్జన్యాలకు స్వస్తి పలికి, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిజమైన "ప్రజాపాలన" సాగుతోందని ఆమె స్పష్టం చేశారు.

"పాలకుర్తి నియోజకవర్గం..."
శ్రీ మతి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి గారు...














"జై బాలు నాయక్ – జై కాంగ్రెస్"
2026–27 ముఖ్యమంత్రి బ్రేక్ ఫాస్ట్ పథకం...
22 లక్షల మంది విద్యార్థులకు లాభం
మొత్తం వ్యయం: ?720 కోట్లు
ఇంటర్ విద్యార్థులకు: ?56 కోట్లు
నేనావత్ దేవరన్ నాయక్
కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు


# అబ్రాడ్ కన్సల్టెన్సీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.







అన్వేషనేత్రం ప్రతినిధి

దేవరకొండ నియోజకవర్గం, గుడిపల్లి మండలం, భీమనపల్లి గ్రామ సర్పంచ్ కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారి కుమారుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఫారిన్ కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ కసిరెడ్డి జయంత్ రెడ్డి గారి 6వ నూతన బ్రాంచ్ ను ఈరోజు హైదరాబాద్ వనస్థలిపురంలో ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మీలాంటి యువకులు నేటి యువతకు మార్గనిర్దేశకులుగా వుండాలని విద్యావంతులైన యువతకు ఉపాధి కల్పిస్తూ విదేశాలలో విద్య ఉపాధికి మీవంతుగా కృషి చేస్తున్నందుకు అధినేత జయంత్ రెడ్డి గారిని అభినందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు, అపోలో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారు, రాజేష్ గారు, చింతపల్లి మాజీ ఎంపీపీ పవన్ గారు, దొంతినేని వెంకటేశ్వర రావు గారు, సర్పంచులు రామావత్ శ్రీను గారు, తంగిరాల కృష్ణ కుమార్ గారు, మాజీ సర్పంచులు శీలం శేఖర్ రెడ్డి గారు, మాజీ ఎంపీటీసీ లింగయ్య గారు, యువజన కాంగ్రెస్ గుడిపల్లి మండలం అధ్యక్షులు బాలకృష్ణ చౌహాన్ గారు, ఉపాధ్యక్షులు ఒళ్ళంగొండ నరేందర్ గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





రైతులకు బోనస్ ద్వారా ప్రోత్సాహం అందిస్తూ, పేదల ఆకలి సమస్యను తగ్గించేందుకు సన్నబియ్యం అందించాలనే సంకల్పంతో ఏడాది క్రితం “సన్నబియ్యం” పథకాన్ని ప్రారంభించాం. ఈ ఒక్క సంవత్సరంలోనే 86 శాతం మంది లబ్ధిదారులకు ఈ పథకం ప్రయోజనం చేకూరేలా సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. ఈ పథకం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా, శాసన సభ ప్రాంగణంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, గౌరవ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి సన్నబియ్యం భోజనం చేయడం జరిగింది..




సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా సాగుతున్న ద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టేందుకు ప్రజా ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన బిల్లుకు అసెంబ్లీలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మద్దతు తెలిపారు. పార్టీలకతీతంగా నాయకులపై సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తూ గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. మహిళలు అని కూడా చూడకుండా బరితెగించి కామెంట్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యుల నుంచి సెలబ్రిటీల దాకా ఎవరని వదలడం లేదన్నారు. కఠినమైన చట్టాల ద్వారా శిక్షలు పడితేనే మార్పు వస్తుందని ప్రభుత్వాన్ని కోరారు.

# వరంగల్‌లో కేంద్ర ఉన్నత విద్యాసంస్థల ఆవశ్యకతపై లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### తెలంగాణకు కేంద్ర ఉన్నత విద్యాసంస్థల్లో అన్యాయం

వరంగల్ లోక్‌సభ సభ్యురాలు డా. కడియం కావ్య తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఉన్నత విద్యాసంస్థలు (ఎజు×ం) పరిమితంగా ఉండటంపై లోక్‌సభలో ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం పార్లమెంట్ లో ప్రశ్నోత్తర సమయంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రాష్ట్రంలో ఉన్న కేంద్ర ఉన్నత విద్యాసంస్థల సంఖ్య, వరంగల్‌లో వాటి స్థితి, 2023-25 కాలానికి మౌలిక వసతులు, పరిశోధన గ్రాంట్లు, డిజిటల్ లెర్నింగ్‌కు కేటాయించిన నిధుల వివరాలు కోరారు. అలాగే ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి (+జు=), నియోజకవర్గ స్థాయిలో విద్యార్థుల నమోదు గణాంకాలు, కేంద్ర పథకాల కింద స్కాలర్‌షిప్ లబ్ధిదారుల వివరాలు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపుకు కేంద్ర ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగారు.ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానంలో తెలంగాణలో కేవలం 9 కేంద్ర ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే ఉన్నాయని, వరంగల్ నియోజకవర్గంలో ఒక్క చీ×ు మాత్రమే ఉందని వెల్లడించారు. అయితే రాష్ట్రంలో 35 కేంద్ర విద్యాలయాల్లో వరంగల్‌కు ఒకటే కేటాయించడం కూడా కేంద్ర వైఖరిని స్పష్టంగా చూపుతోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. తెలంగాణలో ఉన్నత విద్యలో నమోదు నిష్పత్తి (+జు=) దేశ సగటు కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, కేంద్రం నుంచి తగిన మౌలిక వసతులు, సంస్థలు అందకపోవడం రాష్ట్ర యువతకు నష్టం కలిగిస్తోందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్‌లో 1.65 లక్షలకుపైగా విద్యార్థులు ఉన్నప్పటికీ, కేంద్ర స్థాయి విద్యాసంస్థల విస్తరణ జరగకపోవడం దురదృష్టకరమని అన్నారు.చీ×ు వరంగల్‌కు కేటాయించిన రూ.64.38 కోట్ల నిధులు సరిపోవని, కొత్త కేంద్ర విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డిమాండ్ చేశారు.కేంద్రం ప్రకటిస్తున్న పథకాలు



కాగితాలపైనే మిగిలిపోకుండా, తెలంగాణలో భౌతికంగా సంస్థల రూపంలో కనిపించాలన్నారు.వరంగల్ వంటి అర్బన్-రూరల్ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్రం తక్షణ చర్యలు తీసుకుని, విద్యా రంగంలో సమానత్వాన్ని పాటించాలని ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో ఆటో సరఫరా కొరతను అధిగమించేందుకు ప్రజారవాణాను బలోపేతం చేయడంపై మంత్రి ఉత్తమ్ సమీక్షించారు

అన్వేషనేత్రం ప్రతినిధి

హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థపై ప్రభావం చూపుతున్న ఆటో-గ్యాస్ సరఫరా కొరతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని మార్గాలను అన్వేషిస్తోందని తెలంగాణ పౌరసరఫరాలు మరియు సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం తెలిపారు.

?×ూజూ, గో గ్యాస్, టోటల్ ఎనర్జీస్ (ఫ్రెంచ్ కంపెనీ), సూపర్ గ్యాస్ మరియు ప్రైమ్ గ్యాస్‌తో సహా ప్రధాన ూ్గూ+ సరఫరాదారుల ప్రతినిధులు మరియు సీనియర్ ప్రభుత్వ అధికారులతో మంత్రి అత్యవసర సమావేశం నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రజారవాణా కార్యకలాపాలను పెంచే అవకాశంపై ఆయన సమీక్షించారు.

?ఆటో-ూ్గూ+ సరఫరాలో కొరత ఏర్పడి నగర రవాణాకు ఆటంకం కలుగుతున్న నేపథ్యంలో, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేడు సచివాలయంలో ప్రభుత్వ రంగ చమురు సంస్థలు మరియు ప్రైవేట్ సరఫరాదారుల ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన కూడా పాల్గొన్నారు.

?క్షేత్రస్థాయిలో ఉన్న ఆటో ూ్గూ+ సరఫరా పరిస్థితిపై ముఖ్యమంత్రికి వివరించి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సంప్రదింపులు జరిపిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.

?మంత్రి ఆదేశాల మేరకు, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తక్షణమే కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి లేఖ రాశారు. సరఫరాలను పెంచి, సంక్షోభాన్ని పరిష్కరించడానికి తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు.

?కొన్ని ప్రైవేట్ సంస్థల నుండి ఏర్పడిన కొరతను భర్తీ చేయడానికి సరఫరాలను పెంచాలని ×ూజూ మరియు ూజూ





వంటి ప్రభుత్వ రంగ సంస్థలను (ూఖలు) కోరారు.

?అలాగే, ఆటో యూనియన్ల ప్రతినిధులతో నేరుగా మాట్లాడి, క్షేత్రస్థాయి పరిస్థితిని పారదర్శకంగా వివరించాలని, వారిని శాంతియుతంగా ఉండాలని కోరాలని కమిషనర్ స్టీఫెన్ రవీంద్రను మంత్రి ఆదేశించారు.

?వీటితో పాటు, ఆటో రిక్షాలపై ఒత్తిడిని తగ్గించడానికి మరియు ఆటో-ూ్గూ+ కొరత వల్ల కలిగే సవాళ్లను అధిగమించడానికి హైదరాబాద్ మెట్రో రైలు మరియు ం+ూ=జ బస్సులతో సహా ప్రజారవాణా సౌకర్యాలను పెంచే మార్గాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించారు.

?ప్రస్తుత సరఫరా పరిస్థితి:

?హైదరాబాద్‌లో ఆటో ూ్గూ+ రోజువారీ సాధారణ అవసరం: 202 మెట్రిక్ టన్నులు (మీ)

?ప్రస్తుత సరఫరా: 147 మీ

?రోజువారీ లోటు: సుమారు 55 మీ (27--30% కొరత)

?ఈ కొరత ప్రధానంగా ప్రైవేట్ రంగంలోనే ఉంది. నగరంలోని ఆటో ూ్గూ+ మార్కెట్‌లో ప్రైవేట్ రంగం వాటా సుమారు 75% గా ఉంది.

?ప్రభుత్వ రంగ సంస్థలు (ూఖం) మెరుగైన సరఫరాను కొనసాగిస్తున్నాయి. కేవలం ×ూజూ మాత్రమే తన 23 అవుట్‌లెట్ల ద్వారా రోజుకు 35 మీ కోటాను అందిస్తోంది.

?సూపర్ గ్యాస్, గో గ్యాస్, టోటల్ ఎనర్జీ మరియు ప్రైమ్ గ్యాస్ వంటి ప్రధాన ప్రైవేట్ కంపెనీలు మార్కెట్లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల వాటా కేవలం 25-30% మాత్రమే.

?హైదరాబాద్‌లో మొత్తం 143 ఆటో ూ్గూ+ అవుట్‌లెట్లు ఉన్నాయి (ఔటర్ రింగ్ రోడ్ లోపల 116 ం వెలుపల 27). ప్రస్తుతం దాదాపు 25 అవుట్‌లెట్లు పనిచేయడం లేదు, వీటిలో 17 నగర ప్రధాన ప్రాంతంలో ఉన్నాయి.

?సంక్షోభానికి మూల కారణం:

?దిగుమతి చేసుకున్న ూ్గూ+ని మోసుకెళ్లే నౌకలు (ఎవంంవశ్రీం) రాకలో 2-3 రోజుల ఆలస్యం కావడం, దీనికి తోడు మధ్యప్రాచ్యంలో నెలకొన్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల వల్ల అంతర్జాతీయ సరఫరా గొలుసు దెబ్బతినడం ఈ కొరతకు ప్రధాన కారణం. ప్రైవేట్ కంపెనీలు కృష్ణపట్నం, జైగడ్ (మహారాష్ట్ర), ముంబై మరియు తమిళనాడులోని టెర్మినల్స్ నుండి బల్క్ ూ్గూ+ని పొందుతాయి.

?కొన్ని సంస్థలు ప్రత్యామ్నాయ అంతర్జాతీయ వనరులను అన్వేషిస్తున్నప్పటికీ, సరఫరా ఎప్పటికి పునరుద్ధరించబడుతుందనే దానిపై ఖచ్చితమైన సమయ పరిమితులు ఇంకా ఖరారు కాలేదు

# భారతదేశ వ్యాప్తంగా ‘పారాక్వాట్’ గడ్డి మందును వెంటనే నిషేధించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.... ఎమ్మెల్యే కడియం.....

అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో భాగంగా ‘పారాక్వాట్’ గడ్డి మందు నిషేధం పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రవేశ పెట్టిన తీర్మానం పై మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ప్రసంగించారు. అత్యంత ప్రమాదకరమైన, ప్రాణంతకమైన గడ్డి మందు నిషేదానికి రాష్ట్ర ప్రభుత్వమే ముందుకు వచ్చి తీర్మాణాన్ని ప్రవేశ పెట్టడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. రైతులు ఎక్కువగా పంట పొలంలో కలుపు మొక్కల నివారణకు, పొలం గట్లపైన గడ్డి పెరగకుండా ఉండేందుకు ఈ ‘పారాక్వాట్ డైక్లోరైడ్’ గడ్డి మందును ఎక్కువగా ఉపయోగిస్తారని తెలిపారు. అయితే అనేక రైతు కుటుంబాలలో, పేద కుటుంబాలలో అప్పుల బాధతో గాని, కుటుంబ కలహాలతో గాని ఇతర కారణాల వల్ల క్షణికావేశంతో ఆత్మహత్య చేసుకోవాలని భావించిన వారు ఈ గడ్డి మందునే



తాగుతున్నారని తెలిపారు. ‘పారాక్వాట్’ గడ్డి మందు తాగిన వారిలో 98శాతం మరణిస్తున్నారని పేర్కొన్నారు. అత్యంత ప్రమాదకరమైన మందు ఈ ‘పారాక్వాట్ డైక్లోరైడ్’గడ్డి మందు అని తెలిపారు. ‘పారాక్వాట్’ గడ్డి మందు తాగి ఆసుపత్రికి వస్తే వారిని కాపాడటంలో డాక్టర్లు కూడా చేతులు ఏత్తేసే పరిస్థితి ఉందని అన్నారు. దురదృష్టం ఏంటంటే అనేక పురుగుల మందులకు విరుగుడు మందులు ఉన్నప్పటికీ ఈ ‘పారాక్వాట్ డైక్లోరైడ్’కు మాత్రం విరుగుడు మందు లేదని తెలిపారు. దీనివల్ల క్షణికావేశంలో తాగిన వారికి బతకాలని ఉన్నా బతకలేని పరిస్థితులు ఉన్నాయని వెల్లడించారు. ఈ మధ్యనే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ వారు ఒక రౌండ్ సమావేశాన్ని ఏర్పాటు చేసి పారాక్వాట్ గడ్డి మందును తక్షణమే నిషేదించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా 27మార్చి 2026 న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు కూడా పారాక్వాట్ గడ్డి మందును వెంటనే నిషేదించాలని లోక్ సభలో లేవనేత్తినట్లు తెలిపారు. అలాగే వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మరియు ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ కూడా ఎప్పుడో పారాక్వాట్ గడ్డి మందు ఎంత ప్రమాదకరమైనదో స్టేట్‌మెంట్ ఇచ్చిందని అన్నారు. విచిత్రకరమైన విషయం ఏంటంటే స్విట్జర్లాండ్‌లో తయారు అయ్యే ఈ మందును ఆ దేశంలోనే వాడరని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 70దేశాలలో ఈ మందును ఎంత ప్రమాదకరమైందో గుర్తించి నిషేదించారాని వెల్లడించారు. ఈ గడ్డి మందు వల్ల ఒక్క తెలంగాణ లోనే సంవత్సరానికి 2వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోతున్నారు అంటే దేశ వ్యాప్తంగా ఎంత మరణిస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి 60నుండి 90రోజుల వరకు నిషేధించే అవకాశం ఉందని దానికి అనుగుణంగా రాష్ట్రంలో ఈ గడ్డి మందును నిషేధించి దేశ వ్యాప్తంగా పారాక్వాట్ గడ్డి మందును పూర్తి స్థాయిలో నిషేదించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ విషయం తెలంగాణ రాష్ట్రం దేశానికి మార్గదర్శకంగా, దిక్సూచిగా నిలవాలని అభిప్రాయపడ్డారు.







కృష్ణా బేసిన్ ప్రాజెక్టులు గడువులోపు పూర్తి చేస్తాం
ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే లక్ష్యం
ఆర్థిక భారాన్ని తగ్గిస్తూ అభివృద్ధి దిశగా ముందడుగు
రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన అజెండా
శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు
నీటిపారుదల, ఆహార డ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట



# కొన్ని రికార్డులు బద్దలు కొట్టడం అసాధ్యమే!

**2008లో ప్రారంభమైన ఈ లీగ్ ప్రతి సీజన్‌లోనూ ఒక కొత్త మైలురాయిని చేరుకుంటోంది. ప్రతి సీజన్‌లో కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. లీగ్‌లో నమోదైన కొన్ని రికార్డులు ఎన్నేళ్లు గడిచినా చెక్కుచెదరకుండా ఉన్నాయి. 2026లో కూడా అవి అలాగే ఉండే అవకాశం ఉంది. ఇందులో విరాట్ కోహ్లీ, ఏబీ డివిలియర్స్ మధ్య నమోదైన భారీ భాగస్వామ్యం , ఒకే ఓవర్‌లో 37 పరుగులు సహా పలు రికార్డులు ఉన్నాయి. ఐపీఎల్ చరిత్రలో 10 ఆల్‌టైమ్ రికార్డులు ఇక్కడ అందిస్తున్నాం. వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ క్రిస్ గేల్ ఐపీఎల్‌లోనూ మ్యాజిక్ చేశాడు. టీ20 ఫార్మాట్ రారాజు, అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ తను. ఐపీఎల్‌లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగుల రికార్డు గేల్ పేరిట ఉంది.**

ఆ ఇన్నింగ్స్‌లో గేల్ ఏకంగా 17 సిక్సర్లు బాదాడు. పూణే వారియర్స్ పై ఆడిన ఈ ఇన్నింగ్స్‌లో పలు రికార్డులు నమోదయ్యాయి. ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా నిలిచాడు.వేగవంతమైన సెంచరీ కూడా 'యూనివర్స్ బాస్' క్రిస్ గేల్ పేరిట ఉంది. క్రిస్ గేల్ 23 ఏప్రిల్ 2013న పూణే వారియర్స్ పై జరిగిన మ్యాచులో కేవలం 30 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఐపీఎల్ చరిత్రలో నేటికీ ఇదే ఫాస్టెస్ట్ సెంచరీ. గత సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ మెరుపు సెంచరీ బాదినప్పటికీ, అతను కూడా ఈ రికార్డును బద్దలుకొట్టలేదు. 35 బంతుల్లో సెంచరీ పూర్తి చేసి, ఐపీఎల్‌లో రెండో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన బ్యాటర్‌గా వైభవ్ సూర్యవంశీ నిలిచాడు. విరాట్ కోహ్లీ, ఏబీ డివిలియర్స్ ఐపీఎల్‌లో అతిపెద్ద భాగస్వామ్యం నెలకొల్పారు. 14 మే 2016న గుజరాత్ లయన్స్ పై 229 పరుగుల పార్ట్‌నర్‌షిప్‌తో రికార్డులు తిరగరాశారు. కోహ్లీ, డివిలియర్స్ ఇద్దరూ సెంచరీలు చేశారు. ఆ మ్యాచ్‌లో డివిలియర్స్ 52 బంతుల్లో 129 పరుగులు, కోహ్లీ 55 బంతుల్లో 109 పరుగులతో చెలరేగారు. ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ రికార్డు రాజస్తాన్ రాయల్స్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ పేరిట ఉంది. రాజస్థాన్




రాయల్స్ తరపున ఆడుతూ 11 మే 2023న కోల్‌కతా నైట్ రైడర్స్ పై కేవలం 13 బంతుల్లో అర్ధ శతకం సాధించాడు. విరాట్ కోహ్లీ పేరిట చెక్కుచెదరని ఈ రికార్డును అధిగమించడం దాదాపు చాలా కష్టం. కోహ్లీ 2016 సీజన్‌లో 973 పరుగులు చేశాడు. 2016 ఎడిషన్‌లో అద్భుత ఫాంలో ఉన్న కోహ్లీ 4 సెంచరీలు, 7 అర్ధ సెంచరీలు చేశాడు. తరువాత గిల్ 2023లో 890 పరుగులు చేసి ఈ రికార్డును బద్దలు కొట్టేంత దగ్గరకు వచ్చాడు.ఐపీఎల్‌లో ఒకే ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు రవీంద్ర జడేజా, క్రిస్ గేల్ పేరిట ఉంది. గేల్ ఆర్‌సిబి తరపున ఆడుతూ 2011లో కొచ్చి టస్కర్స్ బౌలర్ పరమేశ్వరన్ ఓవర్‌లో 37 పరుగులు చేశాడు. 2021లో సిఎస్‌కె తరపున ఆడుతూ జడేజా ఆర్సీబీపై హర్షల్ పటేల్ ఓవర్‌లో 37 పరుగులు చేశాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యుత్తమ బౌలింగ్ స్పెల్ వెస్టిండీస్ ఫాస్ట్ బౌలర్ అల్జారీ జోసెఫ్ పేరిట ఉంది. తన అరంగేట్రం మ్యాచ్‌లోనే ఈ ఘనత సాధించాడు. 6 ఏప్రిల్ 2019న జరిగిన అరంగేట్ర మ్యాచ్‌లో అల్జారీ జోసెఫ్ 3.4 ఓవర్లలో కేవలం 12 పరుగులు ఇచ్చి 6 వికెట్లు పడగొట్టాడు.కోల్‌కతా నైట్ రైడర్స్ 2014, 2015 సీజన్ల మధ్య వరుసగా 10 మ్యాచ్‌లు గెలిచింది. కేకేఆర్ తప్ప మరే ఇతర జట్టు ఇప్పటి వరకు వరుసగా ఇన్ని మ్యాచ్‌లలో విజయం సాధించలేదు. 2014లో కేకేఆర్ ఛాంపియన్‌గా నిలిచింది.ఒక సీజన్‌లో అత్యధిక క్యాచ్‌లు (వికెట్ కీపర్లను మినహాయించి) పట్టిన రికార్డు ఆర్సీబీ బ్యాటర్ ఏబీ డివిలియర్స్ పేరిట ఉంది. ఆర్‌సిబి తరపున ఆడుతూ 2016లో డివిలియర్స్ మొత్తం 19 క్యాచ్‌లు అందుకున్నాడు.




# ఐపీఎల్ ప్రసారాలపై బంగ్లాదేశ్ గ్రీన్ సిగ్నల్

గత ఏడాదిన్నర కాలంగా భారత్, బంగ్లాదేశ్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఇప్పుడు తగ్గుముఖం పడుతున్నాయి. బంగ్లాదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి 'క్రికెట్ దౌత్యాన్ని' ఆయుధంగా ఎంచుకుంది. ఇందులో భాగంగానే ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రసారాలపై ఉన్న అడ్డంకులను తొలగించింది. ఈ నిర్ణయం ద్వారా ఇరు దేశాల మధ్య మళ్లీ క్రికెట్ సంబంధాలు బలపడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. బంగ్లాదేశ్ నూతన సమాచార, ప్రసార శాఖ మంత్రి జహీర్ ఉద్దీన్ స్వపన్ శనివారం ఈ కీలక ప్రకటన చేశారు. ఐపీఎల్ ప్రసారాలను తాము అడ్డుకోబోమని ఆయన స్పష్టం చేశారు. ఏదైనా ఛానల్ లేదా బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేయాలనుకుంటే ప్రభుత్వం నుంచి ఎలాంటి అభ్యంతరం ఉండదని తెలిపారు. క్రీడలను, రాజకీయాన్ని వేర్వేరుగా చూడాలని తమ ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. అధికారిక ప్రసారకర్త స్టార్ స్పోర్ట్స్ తమ దేశంలో మ్యాచ్‌లను చూపిస్తే తమకు ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. గతంలో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు నుంచి బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను బీసీసీఐ ఆదేశాల మేరకు విడుదల చేయడంతో పెద్ద దుమారం రేగింది. అప్పట్లో అధికారంలో ఉన్న తాత్కాలిక ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణించి భారత్‌కు వ్యతిరేకంగా కఠిన నిర్ణయాలు తీసుకుంది. అందులో భాగంగానే ఐపీఎల్ ప్రసారాలను నిలిపివేయడంతో పాటు, భారత్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో కూడా బంగ్లాదేశ్ జట్టు పాల్గొనకుండా అడ్డుకుంది. దీనివల్ల బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు భారీగా నష్టపోయింది.బంగ్లాదేశ్ ప్రభుత్వ తాజా నిర్ణయంతో అక్కడ ఉన్న లక్షలాది మంది ఐపీఎల్ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 19వ సీజన్ ప్రారంభం రోజే ఈ అనుమతి రావడం విశేషం. ఇది కేవలం ప్రసారాలకే పరిమితం కాకుండా, వచ్చే ఏడాది ఐపీఎల్ సీజన్లలో బంగ్లాదేశ్ ఆటగాళ్లు మళ్లీ ఐపీఎల్ జట్లలో చేరడానికి మార్గం సుగమం చేస్తుందని క్రీడా పండితులు అంచనా వేస్తున్నారు. భారత్–బంగ్లాదేశ్ మధ్య మళ్లీ క్రికెట్ సిరీస్‌లు జరిగేలా కొత్త ప్రభుత్వం పావులు కదుపుతోంది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక




# అనిరుధ్ -కావ్య మారన్ పెళ్లి?

## కోలీవుడ్ మీడియాలో సెన్సేషనల్ న్యూస్..

సౌత్ సినీ ఇండస్ట్రీలో ఒకరు మ్యూజిక్ సెన్సేషన్.. మరొకరు బిజినెస్ సామ్రాజ్యానికి వారసురాలు. ఇప్పుడు వీరిద్దరి చుట్టూ ఒక ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్యా మారన్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియాలో హీట్ పుట్టిస్తోంది. గత కొద్ది రోజులుగా తమిళ మీడియాలో ఈ వార్త తెగ హల్‌చల్ చేస్తోంది. అనిరుధ్, కావ్యా మారన్ మధ్య సాన్నిహిత్యం ఎప్పటి నుంచో ఉంది. అనిరుధ్ తన కెరీర్‌లో అత్యధిక విజయవంతమైన చిత్రాలను సన్ పిక్చర్స్ బ్యానర్‌లోనే అందించారు. రజనీకాంత్ జైలర్ నుంచి విజయ్ లియో వరకు సన్ నెట్‌వర్క్ నిర్మించిన సినిమాలకు అనిరుధ్ అందించిన మ్యూజిక్ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ క్రమంలోనే కావ్యా మారన్ తో అనిరుధ్ కు పరిచయం ఏర్పడిందని, అది కాస్తా ప్రేమగా మారిందని టాక్. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కోసం అనిరుధ్ ప్రత్యేకంగా సాంగ్ కంపోజ్ చేయడం కూడా ఈ రూమర్లకు మరింత బలాన్ని చేకూర్చింది.ఈ ఏడాది జూన్ నెలలో అనిరుధ్, కావ్యా మారన్ కలిసి విదేశాల్లో తిరుగుతున్నట్లు కొన్ని ఫోటోలు రెడిట్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో కనిపించాయి. వీరు కలిసి లాస్ వెగాస్ వీధుల్లో షికారు చేశారని, కొన్ని ఖరీదైన రెస్టారెంట్లలో డిన్నర్ డేట్‌లకు వెళ్లారని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. ఈ ఫోటోలు బయటకు వచ్చినప్పటి నుండి వీరిద్దరూ డేటింగ్ లో ఉన్నారనే వార్తలకు రెక్కలు వచ్చాయి. తాజాగా వీరిద్దరి పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకారం తెలిపాయని, త్వరలోనే నిశ్చితార్థం ఉండబోతోందని కోలీవుడ్ వర్గాల సమాచారం.ఇటీవల ఒక సినిమా వేడుకలో అనిరుధ్ పాల్గొన్నప్పుడు మీడియా ప్రతినిధులు ఆయన పెళ్లి గురించి ప్రశ్నించారు. "అనిరుధ్ గారు, మీ పెళ్లి శుభలేఖ ఎప్పుడు ఇస్తున్నారు?" అని అడగ్గా.. అనిరుధ్ ఒక్క క్షణం ఆగి, నవ్వుతూనే చిన్నపాటి అసహనంతో మళ్లీ ఇదేనా? అని బదులిచ్చి అక్కడి నుంచి వెళ్ళిపోయారు. ఆయన ఈ వార్తలను పూర్తిగా ఖండించకపోవడం, కేవలం దాటవేయడం చూస్తుంటే ఏదో ఉందనే అనుమానాలు ఫ్యాన్స్ లో బలపడుతున్నాయి. మరోవైపు అనిరుధ్ ప్రస్తుతం రికార్డు స్థాయిలో రూ.25 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటూ కెరీర్ పీక్స్ లో ఉన్నారు.ఒకరు తన సంగీతంతో ప్రపంచాన్ని ఊపేస్తున్న ఆర్టిస్ట్.. మరొకరు పవర్‌ఫుల్ బిజినెస్ సామ్రాజ్యాన్ని నడిపిస్తున్న మహిళ. వీరిద్దరి కలయిక నిజంగానే జరిగితే అది ఈ దశాబ్దంలోనే అతిపెద్ద బిగ్ వెడ్డింగ్ అవుతుందనడంలో సందేహం లేదు. ప్రస్తుతం అనిరుధ్ వరుస పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉండగా, కావ్యా మారన్ ఐపీఎల్ 2026 సీజన్ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. మరి ఈ జంట నిజంగానే పెళ్లి పీటల వరకు వెళ్తుందా లేదా అనేది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

## అప్పుడు షారుక్..
# ఇప్పుడు సల్మాన్?

సీనియర్ హీరోల పాలిటి కల్పతరువుగా మారింది లేడీ సూపర్‌స్టార్ నయనతార. మొన్న సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్‌గారు'తో కలిసి సందడి చేసిన ఈ అందాలభామ, ప్రస్తుతం బాలకృష్ణ, మలినేని గోపీచంద్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమాలో బాలయ్యకు జోడీగా నటిస్తున్నది. త్వరలోనే ఈ సినిమా షూట్‌లో కూడా జాయిన్ కానుంది. ఇదిలావుంటే.. తాజాగా ఈ అగ్రతార మరో ప్రస్టేజియస్ మూవీకి కూడా సైన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది.సల్మాన్‌ఖాన్ హీరోగా పైడిపల్లి వంశీ దర్శకత్వంలో టాలీవుడ్ నిర్మాత దిల్‌రాజు నిర్మించనున్న బాలీవుడ్ సినిమాలో నయనతార కథానాయికగా ఎంపికైందట. ఇప్పటికే షారుక్‌ఖాన్‌కు జోడీగా 'జవాన్' చిత్రంలో నటించి, బాలీవుడ్‌లో భారీ విజయాన్ని అందుకున్నది నయనతార. ఇప్పుడామె సల్మాన్‌తో జతకట్టనుండటం బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం సల్మాన్ 'మాతృభూమి' అనే సినిమా చేస్తున్నారు. అది పూర్తయిన వెంటనే వంశీ పైడిపల్లి ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్తుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సివుంది.



# ఇది నటన కాదు.. నా రెండేళ్ల కష్టం

పాత్ర కోసం సర్వశక్తులూ ఒడ్డి శారీరకభాషను మార్చుకోవడం నేటి కథానాయకులకు పరిపాటైంది. 'బైకర్' సినిమాలో 18ఏండ్ల వయసున్న రేసర్‌గా శర్వానంద్ కొన్ని నిమిషాలు కనిపించాలి. దానికోసం తన శరీరాన్ని పూర్తిగా మార్చుకున్నారు శర్వానంద్. 'ఉదయం సూర్యోదయానికి ముందే నిద్ర లేవడం, లాంగ్ డిస్టెన్స్ పరుగులు, కఠినమైన వ్యాయామాలతో శరీరకంగానే కాదు, మనసికంగా కూడా బలంగా మారాను' అని శర్వానంద్ అన్నారు.ఈ ప్రయాణంలో విజయం సాధించేందుకు యోగా తనకు ఉపయోగపడిందని, దీంతో బరువు తగ్గి మరింత షార్ప్‌గా తయారయ్యానని శర్వా చెప్పారు. 'బలమైన నిర్ణయం ముందు, నిరాశ, నిస్పృహలు నిలువలేవన్న నిజం ఈ రెండేళ్ల ప్రయాణంలో నాకు అర్థమైంది. ఇది నటన కాదు.. నా రెండేళ్ల కష్టం. మారాలనే పట్టుదల ఫలితాన్ని రేపు తెరపై చూస్తారు' అని నమ్మకంగా చెప్పారు శర్వానంద్. ఏప్రిల్ 3న 'బైకర్' విడుదల కానున్న విషయం తెలిసిందే.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434